స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 119 | గురువారం, సెప్టెంబర్ 17, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 119 | THURSDAY, SEPTEMBER 17, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## దసరా సెలవులు 13 రోజులు

• అక్టోబర్ 1 నుంచి 9 వరకు సెలవులు • విద్యాశాఖ కీలక షెడ్యూల్ విడుదల

2

## 22ఏ వివాదాన్ని నెలలో పరిష్కరిస్తాం

• ఉన్నత స్థాయి కమిటీ.. ప్రజలకు నష్టం లేకుండా చర్యలు • యూఎల్సీ భూములపై కొత్త మార్గదర్శకాలు • హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, డీటీసీపీ లేఅవుట్ల • దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ • ధరణితో 7 లక్షలకుపైగా ఎకరాలు నిషేధిత జాబితాలో • వీటిని 3 లక్షల ఎకరాలకు తగ్గించాం: సీఎం రేవంత్ • ఉన్నత స్థాయి కమిటీకి బాధ్యతల అప్పగింత.. • ప్రజలకు నష్టం లేకుండా చర్యలు తీసుకుంటాం • 22 ఏ మేం తెచ్చింది కాదు.. 1999లో తీసుకొచ్చారు • లే అవుట్ల దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ • నిజాం, ఇనాం రికార్డుల్లో అస్పష్టతే కారణం • ధరణితో బీఆర్ఎస్ భూ దోపిడీ • లక్షలాది మంది రైతులు ఇబ్బంది పడ్డారు.. • శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 16 (వార్త వేదిక సూర్య):

22ఏ వివాదాన్ని నెల రోజుల్లో పరిష్కరిస్తామని, పేదవారికి ఒక గుంట భూమిగానీ, పైసా నష్టంగానీ జరగకుండా చూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 22ఏ వివాదం పరిష్కారం కోసం సీసీఎల్ఏ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ ఐజీ, న్యాయశాఖ కార్యదర్శితో ఉన్నత స్థాయి కమిటీ వేస్తున్నామని తెలిపారు. నిషేధిత భూముల (22ఏ) వివాదం, ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. 22ఏ చట్టాన్ని తాము తీసుకురాలేదని, ఉమ్మడి ఏపీలో 1999లోనే దీనిని తీసుకొచ్చారని గుర్తు చేశారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో 2025లో కలెక్టర్ల నుంచి 22ఏ జాబితాలు తెప్పించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ధరణిలో 7 లక్షలకుపైగా ఎకరాలు నిషేధిత జాబితాలో ఉండగా ప్రస్తుతానికి దానిని 3 లక్షల ఎకరాలకు తగ్గించామని తెలిపారు. ఇకపై ఆర్డీవో, సబ్ కలెక్టర్ సర్వే నంబర్ల వారీగా విచారణ జరుపుతారని, వార్డు, బ్లాక్ నంబరు, డోర్ నంబర్ల వారీ వివరాలు, దేవాదాయ, వక్ఫ్ భూములు, అటవీ క్యాటగిరిలో ఉంటే ఆ వివరాలపై స్పష్టత ఇస్తూ.. భూమి స్థితిని తెలియజేస్తామని సీఎం వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భాగం మాత్రమే 22ఏలో మిగతా 2లో..



## తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం

• అసెంబ్లీ ఛాంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో సింగపూర్ బృందం భేటీ • మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ ప్రణాళికలను సీఎంకు వివరించిన ప్రతినిధులు • గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని సింగపూర్ బృందానికి ముఖ్యమంత్రి ఆహ్వానం

2 లో..

## రేవంత్ కుటుంబ సభ్యులకు 308 ఎకరాలు




• వాటి చుట్టే ఆర్‌ఆర్‌ఆర్, బుల్లెట్ రైలు అలైన్‌మెంట్లు • దీనిపై మా దగ్గర పక్కా ఆధారాలున్నాయ్ • సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి • మూడేళ్లలో రేవంత్ వెనకేసిన ఆస్తుల లెక్క తేల్చాలి • ధరణి, భూభారతిపైనా విచారణ జరిపించాలి • నా ఆస్తులపైనా విచారణకు సిద్ధమే: హరీశ్‌రావు • 22ఏ భూములపై శ్వేతపత్రం విడుదలకు డిమాండ్

2 లో..





## శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలు

• తిరుమలను అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం • తిరుమల కొండల్లో 89.5 శాతం గ్రీన్ కవర్ • ఎస్వీ మ్యూజియంను ఆధునీకరించాం • టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో ఆధునీకరణ • ప్రతీ భక్తుడికీ ఎల్ఐసీతో భీమా కల్పిస్తాం • ఆధార్ బేస్డ్ ఆన్ లైన్ భీమా రూపకల్పన • ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమనాగా తిరుమల • భక్తుల అనుభూతిని పెంచేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ • ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన • టీటీడీ కార్యక్రమాలను ప్రారంభించిన సిఎం • టీటీడీ పైన ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష

అమరావతి, (వార్త వేదిక సూర్య):

తిరుమల భక్తుల కోసం సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. తిరుమలలో భక్తులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించే లక్ష్యంతో టీటీడీ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలను ప్రారంభించారు. టీటీడీ పైన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. శ్రీవాణి నిధులతో ఆలయాల నిర్మాణం పైన సూచనలు అందించారు. అదే విధంగా శ్రీవారి సేవకుల సేవల విస్తరణ పైనా చర్చ జరిగింది. ఇక.. తిరుపతిలో స్కై వాక్ నిర్మాణం పైన చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇదే సమయంలో తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, దుర్లభ దర్శన్ వీఆర్ అనుభవం, ఎలక్ట్రిక్ బస్సులు, శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, నందకం యాప్, భక్తులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం ప్రారంభించారు. టీటీడీ సమీక్ష వేళ పలు నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా తిరుపతిలో భక్తులు మరియు పాదచారుల సౌకర్యార్థం మిగతా 2లో..

## 22ఏలో 4లక్షల ఎకరాలే పట్టా భూములు

• అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు అనుమతి తప్పే • హరీశ్‌రావు మామ భూములకు ఎలా జరిగింది? • అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది హరీష్? • రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు.



అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే మిగతా 2లో..

## నిమజ్జనోత్సవంలో మహా విషాదం

• చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థుల దుర్మరణం • నెత్తిన విగ్రహంతో నీళ్లలోకి దిగి మునిగిన యువకుడు • కాపాడబోయి ఒకరి వెంట మరొకరు.. • పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో ఘటన • మృతులంతా శిరీష చారిటబుల్ ట్రస్టుకు చెందిన అనాథ, నిరుపేదలు

సంగారెడ్డి, సెప్టెంబరు 16 (వార్త వేదిక సూర్య):

మూడు రోజులపాటు భక్తితో కొలిచి, అంతకు మించిన ఉత్సాహంతో గణనాథుడిని సాగనంపేందుకు వెళ్లిన ఆ యువకులు ఊహించని ప్రమాదంలో చిక్కుకొని తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. చెరువులో పడిపోయిన మిత్రుడిని కాపాడటానికి ప్రయత్నిస్తూ ఒకరి తర్వాత ఒకరు నీటిలో మునిగి ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో బుధవారం చోటుచేసుకుంది. పెద్దకంజర్ల గ్రామంలోని శిరీష చారిటబుల్ ట్రస్టులో సుమారు 70 మంది అనాథ, పేద విద్యార్థులు ఆశ్రయం పొందుతున్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాథుడిని ప్రతిష్టించుకున్న వీరు.. బుధవారం సాయంత్రం ఆశ్రమాన్ని ఆనుకుని ఉన్న నేరేడు చెరువులో నిమజ్జనానికి వెళ్లారు. విగ్రహాన్ని మిగతా 2లో..

## బీసీ మహిళలకు ఊరట

• ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం గడువు పొడిగింపు • ఈ నెల 30 వరకు దరఖాస్తులకు అవకాశం! • 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు!

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):

బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకానికి దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించారు.ఈ విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా వెల్లడించారు.రాష్ట్రంలోని మొత్తం 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున, మొత్తం 1.19 లక్షల మంది అర్హులైన బీసీ మహిళలను ఈ పథకం ద్వారా ఎంపిక చేయనున్నారు.వీరికి ఎలాంటి ఖర్చు లేకుండా పూర్తిగా 100 శాతం సబ్సిడీపై అత్యాధునిక ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందజేస్తారు.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన మహిళలు ఎవరైనా ఉంటే,వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ నెల 30వ తేదీలోపు



అధికారిక వెబ్‌సైట్ అయిన TGOBMMS పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.ఇంటి వద్దే ఉంటూ స్వయం ఉపాధి పొందడం ద్వారా మహిళలు తమ కుటుంబాల ఆదాయాన్ని పెంచుకోవడానికి, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారం అర్హులైన ప్రతి మహిళకు చేరేలా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని,గడువులోగా అందరూ దరఖాస్తు చేసుకునేలా తగిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉండదు

• దామాషా ప్రకారం పెంచితే డీలిమిటేషన్‌కు మద్దతు • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం • హరియాణాలోని జిందాల్ గ్లోబల్ వర్సిటీలో ప్రసంగం



న్యూఢిల్లీ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు ఉం డబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఉందని, మొ త్తం లోక్‌సభ స్థానాలను దామాషా ప్రకారం పెంచితే.. డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో తమకు ఎలాంటి అభ్యంతరం ఉండదని పేర్కొన్నారు. హరియాణాలోని సోనిపట్‌లో ఉన్న జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో బుధవారం ''ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్: ది స్టోరీ ఆఫ్ ఏ స్టార్టప్ స్టేట్'' అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ప్రతీ పెద్ద సాంకేతిక పరివర్తన సమయంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయన్నారు. ప్రస్తుతం ఏఐ విషయంలోనూ అదే జరుగుతోందని అభిప్రాయపడ్డారు. మౌలిక వసతులు కల్పించడం, విశ్వసనీయమైన సేవలందించడం ప్ర భుత్వ బాధ్యత అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రస్తా విస్తూ.. తెలంగాణలోని కరువు ప్రభావిత ప్రాంతాలకు గోదావరి జలాలను ఎలా తరలించాలనే సవాల్‌కు ఇంజనీరింగ్ పరిష్కారమే ఈ ప్రాజెక్టు అని అభివర్ణించారు.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 119 గురువారం 17 సెప్టెంబర్, 2026

## 22ఏలో 4లక్షల ఎకరాలే పట్టా భూములు

(మొదటి పేజీ తరువాయి)

పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.



## సిఎం, టీపీసీసీ మధ్య అత్యుత్తమ సమన్వయం

- ఆ ఇద్దరూ మళ్లీ పార్టీని అధికారంలోకి తెస్తారు
- శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆరఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆరఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆరఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆరఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

## కోటి ఎకరాలు కాదు.. కేవలం 3.60 లక్షల ఎకరాలే

నిషేధిత జాబితాపై విపక్షాల తప్పుడు లెక్కలు.. 22ఏపై బీఆరఎస్ అసత్యాలు మాట్లాడుతోంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆరఎస్ పార్టీ పచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి పాలకులు చేసిన చారిత్రక తప్పిదాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సరిదిద్దుతుంటే ఓర్వలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏకంగా కోటి ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ బీఆరఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వాస్తవానికి హైకోర్టు ఆదేశాలు, తీవ్రమైన న్యాయపరమైన వివాదాలు ఉన్న కేవలం 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దుతోందని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సభకు హాజరుకాకుండా 'మాక్ అసెంబ్లీ'ల పేరుతో నాటకాలు ఆడటం బీఆరఎస్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సభాపతిని, దళిత వర్గాలను, విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అవమానిస్తూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ధరణి అడ్డం పెట్టుకుని జరిగిన భూ దారుణాలను త్వరలోనే ఆధారాలతో సహా అసెంబ్లీ వేదికగా బట్టబయలు చేస్తామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

# 22ఏ వివాదాన్ని నెలలో పరిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ఉంటే.. దానివరకే పరిమితం చేసి 22ఏలో పెడతామన్నారు. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధికృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. హెచఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు. ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆరఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు. ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు. ప్రాజెక్టుల్లో అవినీతి తర్వాత కేసీఆర్ కన్ను భూములపై పడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. భూ దోపిడీ గురించి చేసిన ఆలోచనల నుంచే ధరణి అనే పురుగు పుట్టిందని, అదే భూతమై సమాజాన్ని పట్టి పీడిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. కోట్ల ఎకరాల భూములకు సంబంధించిన డేటా మాఫియా చేతిలో బీఆరఎస్ నాయకులు పెట్టారని ఆరోపించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా ధరణిపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్, సోమేశ్ కుమార్ తమ మెదడు రంగరించి ధరణి తయారు చేశామని గొప్పలు చెప్పారని, ఆయన చెప్పింది పచ్చి అబద్ధమని సీఎం మండిపడ్డారు.ధరణి పోర్టల్ ద్వారా బీఆరఎస్ నేతలు భూములను ఇష్టానుసారం బదిలీ చేసుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తప్పు చేసిన వారు సభకు రాకుండా తప్పించుకుందామనే చూస్తారని సీఎం ఎద్దేవా చేశారు. పట్టుకుని రమ్మని ఆదేశాలిస్తే తప్ప కేసీఆర్ సభకు వచ్చేటట్టు లేరని అన్నారు. రెవెన్యూ సమాచారం కేంద్ర సంస్థ ఎనఐసీకి ఇవ్వకుండా ప్రైవేటుకు ఎందుకు ఇచ్చారు? అని ఆయన ప్రశ్నించారు. రూ. 110 కోట్ల విలువైన కాంట్రాక్టు రూ.1400 కోట్ల వాల్యూకు ఎలా వచ్చిందన్న సీఎం, దీనిపై విచారణ చేయాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. 1982లో వచ్చిన భూకబ్జా నిరోధక చట్టాన్ని తెలంగాణ ఏర్పాటు కాగానే కేసీఆర్ రద్దు చేశారని గుర్తుచేశారు. ఆ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో కేసీఆర్ చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే సభ నుంచి పారిపోయారని విమర్శించారు. 2021 నాటికి 21 లక్షల 93వేల 50 ఎకరాలను పార్టు బి కింద నిషేధిత జాబితాలో పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2023 నాటికి ధరణితో తెలంగాణ సమాజానికి కేసీఆర్ గుండు కొట్టారని విమర్శించారు. ధరణిని అడ్డం పెట్టుకుని బీఆరఎస్ నేతలు విచ్చలవిడిగా సంపాదించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆరఎస్ నేతలు, దళారీలు వేర్వేరు కాదని ఇద్దరూ ఒకటేనని రేవంత్ రెడ్డి అన్నారు. కండువా వేస్తే బీఆరఎస్ నేత, కండువా తీస్తే దళారీ అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చాక భూముల సమస్య పరిష్కారం కోసం తలలు బద్దలు కొట్టుకున్నామన్నారు.తెలంగాణకు చెందిన 2.5కోట్ల ఎకరాల భూమి డేటా మాఫియా చేతికి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు చెందిన భూముల సంపూర్ణ సమాచారాన్ని మాఫియా చేతికి ఇచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సభలో ఉన్నప్పుడే 22ఏ బండారం బయటపెట్టాలని భావించానని తెలిపారు. ఆ విషయం తెలిసి కావాలనే బీఆరఎస్ సభ్యులు సస్పెండ్ అయ్యేలా వ్యవహరించారన్నారు. బండారం బయటపడుతుందనే బీఆరఎస్ సభ్యులు సభ నుంచి పారిపోయారని రేవంత్ రెడ్డి ఆరోపించా రు. ధరణి 2010లో ఒడిశాలో మొదలైందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో కాగ్? ధరణిపై తీవ్రంగా ఆక్షేపించిందన్నారు. 2018లో ధరణి కాంట్రాక్టును ఐఎల్?ఎఫ్?ఎస్? దక్కించుకుందని వివరించారు. ఐఎల్?ఎఫఎస్?, ధరణిని టెరాసిస్ అనే కంపెనీకి అమ్ముకుందని విమర్శించారు. టెరాసిస్ కంపెనీలో శ్రీధరరాజుకు వాటా ఉందని రేవంత్ రెడ్డి ఆరోపిం చారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, బీఆరఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. అదే సమయంలో, ఎల్బీనగర్ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సుమారు 9,500 మందికి త్వరలోనే శుభవార్త అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం తెలిపింది. ఈ మేరకు అసెంబ్లీ ఛాంబర్లో సింగపూర్ ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని కోరారు. దీంతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలించే అంశాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల గురించి కూడా సీఎం వారికి సమగ్రంగా వివరించారు. సమావేశంలో సింగపూర్ ప్రతినిధి బృందానికి సీఎం రేవంత్‌రెడ్డి మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా మూసీ, ఈసీ నదుల సంగమ స్థలమైన గాంధీ సరోవరం వరకు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నదీతీర అభివృద్ధితో



పాటు నైట్ ఎకానమీ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని పూర్తిస్థాయి నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కూడా వారితో సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

హైదరాబాద్ నగరాన్ని కేవలం పర్యాటక కేంద్రం గానే కాకుండా గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి సింగపూర్ ప్రతినిధులతో వివరించారు. హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటి, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విద్యాసంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయని వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సేవలు అందించడం, పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి కోరగా సింగపూర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాబోయే డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో ప్రభుత్వం నిర్వహించనున్న ప్రతిష్టాత్మక తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సింగపూర్ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 13 రోజులు దసరా సెలవులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో దసరా సెలవులపై విద్యాశాఖ బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (ఎసఏ-1) పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవుల తేదీలను కూడా తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఎసఏ-1 పరీక్షలు నిర్వహించనుండగా.. ఆ తర్వాత అక్టోబర్ 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉండనున్నాయి. అంటే ఈసారి దసరా పండగకు వరుసగా 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు రానున్నాయి. తెలంగాణలోని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా తరగతుల వారీగా వేర్వేరు సమయాలను విద్యాశాఖ కేటాయించింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. 6, 8వ తరగతుల విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. 7వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుంది. 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. తరగతుల వారీగా ఏ రోజు ఏ సబ్జెక్టుకు పరీక్ష నిర్వహించనున్నారనే పూర్తి టైమ్‌టేబుల్‌ను విద్యార్థులు తమ పాఠశాలల ద్వారా తెలుసుకోవాలని విద్యాశాఖ సూచించింది.ఎసఏ-1 పరీక్షలు పూర్తి అయిన వెంటనే విద్యార్థులకు దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 10వ తేదీ నుంచి అక్టోబర్ 22వ తేదీ వరకు రాష్ట్రంలోని పాఠశాలలకు సెలవులు ఉండనున్నాయి. అక్టోబర్ 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు లెక్కిస్తే మొత్తం 13 క్యాలెండర్ రోజులు సెలవులు రానున్నాయి. ఈసారి బతుకమ్మ, దసరా పండుగలు కూడా ఇదే సెలవుల సమయంలో రావడంతో విద్యార్థులకు వరుసగా సెలవులు లభించనున్నాయి. దసరా సెలవులకు ముందు ఎసఏ-1 పరీక్షలు ఉండటంతో విద్యార్థులు ముందుగానే ప్రిపరేషన్ పూర్తి చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది. పరీక్షల అనంతరం అక్టోబర్ 10వ తేదీ నుంచి సెలవులు ప్రారంభం కానున్నందున విద్యార్థులు తమ పాఠశాలల్లో అందించే పూర్తి టైమ్‌టేబుల్‌ను పరిశీలించి పరీక్షలకు సిద్ధం కావాల్సి ఉంటుంది. అక్టోబర్ 23వ తేదీ నుంచి పాఠశాలలు సాధారణంగా పునఃప్రారంభం కానున్నాయి. దీంతో తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ షెడ్యూల్ కీలకంగా మారింది.

# శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలు

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే స్టేషన్ - బస్టాండ్ మధ్య నూతనంగా "స్కైవాక" బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనల పైన చర్చించారు. అందుబాటులోకి తెచ్చే విధంగా యాక్షన్ ప్లాన్ ఖరారు చేసారు. పవిత్రమైన దివ్యక్షేత్రంగా తిరుమలను అభివృద్ధి చేయాల నే లక్ష్యంతో పనిచేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. 89.5 శాతం గ్రీన్ కవర్ తిరుమల కొండల్లో ఉందిని.. గతంలో ఏర్పాటు చేసిన ఎస్వీ మ్యూజియం ను ఆధునీకరించి పునః ప్రారంభం చేశామని వెల్లడిం చారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాధలు, శ్రీవారి పరిణయం లాంటి అంశాలను ప్రదర్శించేలా మ్యూజిఎంలో ఏర్పాటు చేశామని చెప్పారు. కాగా, భక్తులు అందరికీ అర్థం అయ్యేలా వివిధ అంశాలను ఏర్పాటు చేశారు. టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. వచ్చే ఐదేళ్ల పాటు ఈ మ్యూజియం నిర్వహణను కూడా ఆ ట్రస్టుకే అప్పగించాలని నిర్ణయించామన్నారు. ప్రతీ భక్తుడికీ ఎలఐసీ తో కలిసి భీమా కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. ఆధార్ బేస్డ్ ఆన్ లైన్ భీమా చేయాలని నిర్ణయించామని వివరించారు. ఎవరైనా భక్తులు దురదృష్ట వశాత్తూ ఇక్కడ మృతి చెందితే వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించేలా ఈ భీమా వర్తింప చేస్తారని చెప్పుకొచ్చారు. వైకుంఠం క్యూ కాంప్లెక్సు1 లో దుర్లభ్ దర్శన్ పేరిట ఓ హీలింగ్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవారి వైభవం, ఆలయ చరిత్రను ఇతర అంశాలను వివరించేలా ఈ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు అయ్యిందని వివరించారు. తిరుమలలో భక్తుల రాకపోకల కోసం 32 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. శ్రీవాణి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 5 వేల దేవాల యాలను నిర్మించాలన్నది ఆలోచనగా వెల్లడించారు. శ్రీవారి సేవకులను కూడా ఈ ఆలయాలకు అనుసంధానించేలా కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. నియోజకవర్గ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మొత్తం ఆరు కార్యక్రమాల ద్వారా తిరుమల అభివృద్ధిని భక్తుల భాగస్వామ్యంతో చేపడతామని చంద్రబాబు వెల్లడించారు.

## రేవంత్ కుటుంబ సభ్యులకు 308 ఎకరాలు

హైదరాబాద్, సెప్టెంబరు 16 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యుల పేరున ఏకంగా 308 ఎకరాల భూములున్నాయని.. దీనికి సంబంధించి తమవద్ద పక్కా ఆధారాలున్నాయని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ భూముల సమీపం నుంచే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) అలైన్‌మెంట్, అలాగే బుల్లెట్ ట్రెయిన్ అలైన్‌మెంట్ వెళ్లేలా ప్లాన్లు రూపొందించుకున్నారని హరీశ్‌రావు అన్నారు.'నిజంగా రేవంత్‌రెడ్డికి నైతికత ఉంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఈ మూడేళ్లలో ఆయన సంపాదించిన ఆస్తులతోపాటు, మా ఆస్తులు.. ధరణి-భూభారతిలో జరిగిన వ్యవహారాల మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?'' అని సవాల్ విసిరారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతోమాట్లాడారు. తనపై, తన ఆస్తులపై సీఎం చేసిన అసత్య ఆరోపణలను హరీశ్ రావు ఈ సందర్భంగా తిప్పికొట్టారు. రేవంత్‌రెడ్డి, ఆయన కూ తురు, తమ్ముళ్ల పేరుతో 308 ఎకరాల భూములు ఉన్నాయని చెప్పారు. ఒక్క కొట్రా గ్రామంలోనే 300 ఎకరాలు ఉన్నాయని రైతులు చెబుతుండగా.. అందులో 175 ఎకరాలకు సంబం ధించి డాక్యుమెంట్లు తమ దగ్గర ఉన్నాయని ప్రకటించారు. దానికి తోడు కొండారెడ్డిపల్లిలో 77ఎకరాలు, అఫిడవిట్‌లో ప్రకటించిన మరో 54ఎకరాలు.. మొత్తం 308ఎకరాలపై ము ఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు.' నాదర్‌గుల్‌లో రూ. 10వేల కోట్ల విలువైన భూకుంభకోణాన్ని సాక్ష్యాధారాలతో బయటపెడితే ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లేదన్నారు. సీఎం సోదరుడికి చెందిన టెస్సరాక్ట్ కంపెనీకి కోట్ల విలువైన భూముల కేటాయింపు, పసుమాములలో మరో సోదరుడి భూమి నాలా కన్వర్షన్‌పై ప్రభుత్వం ఎందుకు మౌ నంగా ఉందని ప్రశ్నించారు. భూభారతిలో 9200కు పైగా భూముల రిజిస్ట్రేషన్లు యజమానులు తెలియకుండానే జరిగి పోయాయన్నారు. గజ్వేల్‌లో క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ మహిళ భూమి ఆమెకు తెలియకుండానే బదిలీ అయిందన్నా రు. పొరపాట్లను సరిదిద్దాల్సిందిపోయి, భూభారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు పాల్పడుతోందని హరీశ్ ఆరోపించారు. సీఎం ఇల్లు రాత్రికి రాత్రి 22ఏ జాబితా నుంచి ఎలా తొలగించారో.. అదేవిధంగా ప్రజల ఆస్తులను కూడా 22ఏనుంచి తొలగించాలన్నారు. ''కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఒక్క ఎకరా కూడా నిషేధిత జాబితాలో పెట్టలేదని మంత్రి పొంగులేటి అంటుంటే.. అధికారులే 30లక్షల ఎకరాలను పొరపాటుగా అప్‌లోడ్ చేశారని సీఎం చెబుతున్నారు. ఇందులో ఎవరు చెప్పేది నిజం''అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఎన్ని భూములు నిషేధిత జా బితాలో పెట్టారు? ఎన్నింటిని జాబితా నుంచి తొలగించారన్న దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తాము సభలోఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలు, సీఎం కుటుంబ అవినీతి బయటపడుతుందన్న భయంతోనే మొత్తం సెషన్ నుంచి సస్పెండ్ చేశారని హరీశ్ ఆరోపించారు.

### అదనంగా ఒక్క గుంట కూడా నాకు లేదు

ఎన్నికల అఫిడవిట్, ఇన్‌కమ్‌టాక్స్ రిటర్నుల్లో పేర్కొన్న భూములకు అదనంగా, ఒక్క గుంటకూడా తనకు లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తన బంధువులు చట్టబద్ధంగానే 2019లో 'రాజ్ బ్రీడర్స్' అనే కంపెనీ షేర్లను బ్యాంకు చెక్కుల ద్వారా కొనుగోలు చేశారన్నారు. కేసీఆర్‌కు 1000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందని మొన్నటిదాకా అబద్ధాలు చెప్పిన సీఎం రేవంత్.. ఇప్పుడు 67 ఎకరాలు అంటున్నారని పేర్కొన్నారు.

## నిమజ్జనోత్సవంలో మహా విషాదం

(మొదటి పేజీ తరువాయి)

నిమజ్జనం చేసేందుకు 8 మంది విద్యార్థులు చెరువులోకి దిగారు. వరంగల్ జిల్లా బాలయ్యపల్లికి చెందిన గణేష్(18) విగ్రహాన్ని నెత్తిన పెట్టుకుని నీటిలో ముందుకు వెళ్తుండగా.. గతంలో ఇటుక బట్టీల కోసంతవ్వినగుంతలో చిక్కుకుని మునిగిపోయాడు. అతడిని రక్షించేందుకు మిగతావారు ముందుకు వెళ్లారు. ఈ క్రమంలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న కూకట్‌పల్లికి చెందిన శ్యాంకుమార్ (17), డిప్లొమా రెండో సంవత్సరం చదువుతున్న భీమవరానికి చెందిన నర్సింహరాజు (21), భద్రాచలానికి చెందిన సుమంత్‌రెడ్డి (17), పదోతరగతి చదువుతున్న వరంగల్ జిల్లా బాలయ్యపల్లికి చెందిన సిద్ధార్థ (17), పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్న కూకట్‌పల్లికి చెందిన ఉదయ్‌కిరణ్ (22) వరుసగా నీట మునిగారు. ఈత వచ్చిన మరో ఇద్దరు విద్యార్థులు ప్రాణాలతో బయటపడి ఆశ్రమం సిబ్బందికి విష యం చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, విద్యార్థులను బయటకు తీసుకొచ్చి ఇంద్రే శంలోని ప్రాచీన్ గ్లోబల్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐ దుగురు మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో విద్యార్థి క న్నుమూశాడు. అప్పటివరకు ఆడుతూపాడుతూ కనిపించిన వి ద్యార్థులు విగతజీవులుగా మారడంతో ఆస్పత్రి ప్రాంగణంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న ఏసీపీ శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, బీఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శరెడ్డి తదితరులు ఆస్పత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

## ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మరో గుడ్ న్యూస్

- గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం
- హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ విపి గౌతమ్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పాదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు 1. ఎల్బీ నగర్, 2. గోషా మహల్, 3. ముషీరాబాద్, 4. చాంద్రాయణగుట్ట అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని శ్రీ వి.పి. గౌతమ్ సూచించారు.



# రంగారెడ్డి



## ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా గణేష్ పూజ వేడుకలు

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 16(వార్త వేదిక సూర్య)

గణనాథుని కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సంక్షేమ అధ్యక్షులు మంద జగన్ తెలిపారు. వినాయక నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, భక్తి భావాలను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణనాథుని ఆరాధించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ చింతకింది మల్లేష్, శివ, ఒగ్గు శ్రీధర్, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, ఆనందాస్, కరుణాకర్, మధు, శెట్టి సాయి కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామల, శివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు - మంద భవాని జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 16(వార్త వేదిక సూర్య)





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంద భవాని జగన్ వినాయకునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని పూజించి, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి నైవేద్యం సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. వినాయకుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ గణపతి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

మంథని, సెప్టెంబర్ -16 ( వార్త వేదిక సూర్య )



మంథని నియోజకవర్గం మల్హర్ మండలం కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పీవీ నగర్‌లో పీవీ నగర్ గణేష్ యూత్ వింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. విగ్రహ దాత మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్,భిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం శ్యామల--సమ్మిరెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు ఉత్సవ కార్యక్రమానికి హాజరైన పుట్ట మధూకర్ విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం పీవీ నగర్ గణేష్ యూత్ వింగ్స్ సభ్యులు, నిర్వాహకులు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. గణనాథుని కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# శంషాబాద్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

### - అమరవీరులకు నివాళులు.. సీపీఐ జెండా ఆవిష్కరణ



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించి సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాచమల్ల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వేలాది మంది త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

చాకలి ఐలమ్మ ప్రజలు, రైతుల సమస్యల కోసం ధైర్యంగా పోరాడిన మహా వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఆమె భూమి, పంట సమస్యలపై పోరాటం చేస్తున్న సమయంలో సీపీఐ నాయకులు రవి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్ తదితరులు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాటం మహిళల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన కమ్యూనిస్టు యోధుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల హక్కులు, రైతాంగ సమస్యలు, మహిళల రక్షణ కోసం ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న గురువారం హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నాయకులు కోరారు.కార్యక్రమంలో సీపీఐ శంషాబాద్ మండల నాయకులు గిలకరాజు, శ్రీనివాస్, దండి రవికుమార్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విబిజీరామ్ జీ ప్రగతి పై సమీక్ష సమావేశం



### గ్రామీణ అభివృద్ధి అధికారి వి.మల్లేశం

మంథని, సెప్టెంబర్ -16 ( వార్త వేదిక సూర్య )

మండల ప్రజా పరిషత్ మంథని సమావేశ మందిరంలో క్లస్టర్ లెవెల్ మండలాలైన మంథని, కమాన్పూర్,రామగిరి, ముత్తారం మండలాలకు సంబంధించిన విబిజి రాంజీ కి సంబంధించిన సిబ్బందితో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విబి జి రామ్ జి పనుల ప్రగతి పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు.

ఎజెండా అంశాలు:-

1. జలసిరి పనులైన ఇంటికో ఇంకుడు కుంత , రైతుకు పంట కుంట ఊరుకు ఊట కుంట గ్రామంలోని సామూహిక ఇంకుడు గుంతలను పూర్తి చేయాలి
2. గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భవనాలకు రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను పూర్తి చేయాలి.
3. ప్రతి గ్రామపంచాయతీకి కనీసం 60 మంది కూలీలకు తక్కువ కాకుండా వివిజి రాంజీ పనులను చేపట్టాలి.
4. వికసిద్ భారత్ గ్రామ్ పనుల ప్రణాళికలో ప్రతి గ్రామపంచాయతీకి రాబోయే మూడు సంవత్సరాలకు సరిపోయే పనులను గుర్తించాలి.
5. ఈనెల 30 వరకు జలసిరి పనులను సిబ్బంది సమిష్టిగా పనిచేసే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి వేముల మల్లేశం, డిఆర్పి అనిల్ కుమార్ నాలుగు మండలాలకు సంబంధించిన అదనపు కార్యక్రమ అధికారులు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, సీనియర్ మెట్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

### వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కంచి మహేందర్.

బాలానగర్, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య) :

సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ తెలంగాణ విమోచన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ / మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కంచి మహేందర్ పాల్గొని, తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించేందుకు బీజేపీ ప్రతిపాదించిన “తెలంగాణ సప్త సంకల్పాలు” అమలు చేయాలని కోరారు.

సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడంతో పాటు, సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్మారక చిహ్నం, హైదరాబాద్--తెలంగాణ విమోచన మ్యూజియం, జిల్లా స్థాయిలో స్మృతి కేంద్రాలు, పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్ర, చారిత్రక ప్రాంతాల్లో స్మారక స్తూపాలు, తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్



ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విమోచన పోరాటంలో అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ, తెలంగాణ విమోచన చరిత్రను శాశ్వతంగా పరిరక్షించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫతేనగర్, బాలానగర్, మూసాపేట, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి మహంకాళి జిల్లా ఎస్సి మోర్చా సెక్రటరీగా బందెల సత్యనారాయణ



సికింద్రాబాద్, సెప్టెంబర్ 16(వార్త వేదిక సూర్య)

బిజెపి మహంకాళి జిల్లా ఎస్సి మోర్చా సెక్రటరీగా ఎన్నికైన బందెల సత్యనారాయణ కు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. బందెల సత్యనారాయణ బిజెపి మహంకాళి జిల్లా ఎస్సి మోర్చా సెక్రటరీగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. కొత్తగా చేపట్టిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి మరియు సామాజిక వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. సత్యనారాయణకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోచింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, మూల అరవింద్ కుమార్, కొమరయ్య మంద, ఈశ్వర్ మంద, కొండా కిషోర్ గౌడ్, సాయి చరణ్ గంగపుత్ర, చింతకింది సాయి కుమార్, మంద మురళి, గబ్బెట రాజు, చిదురాల శ్రీనివాస్, వైట్ల వెంకటాద్రి, వల్లపు కృష్ణమూర్తి, కర్నాటి ఆనంద్ కుమార్, తిరుమల రవి, తౌరం సతీష్, దిండిగల శ్రీకాంత్, ఆనందాస్ కరుణాకర్, ఆమంచా రామకృష్ణ, తిరుమల సంతోష్, మంద పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగూడలోని జాన్ గాడ్ సమాజ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :

లక్ష్మీగూడలోని జాన్ గాడ్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా సాగుతున్నాయి. మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడికే మహేందర్, నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఈ మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాలనీ వాసులందరూ ఐక్యమత్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ?ఈ కార్యక్రమంలో మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కిషన్ సింగ్, తారాచంద్, మహేందర్ సింగ్ ఠాగూర్, తులసి చందలతో పాటు స్థానిక భక్తులు, మహిళలు, యువకులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## గణపతి హోమంలో జలజ సత్యనారాయణ దంపతులు

### భక్తి శ్రద్ధలతో పాల్గొన్న భక్తులు

మంథని, సెప్టెంబర్ -16 ( వార్త వేదిక సూర్య )

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గణపతి హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహావాది జలజ సత్యనారాయణ దంపతులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చతుర్థి దీక్ష తీసుకున్న అనంతరం ఉద్యాపన కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంథనిలో అతి పురాతనంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మహావాది దయానంద్ తెలిపారు. దయానంద్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయి.

## మూసాపేట్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### వినాయకుడి పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి రమేష్.

కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య) :



కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్‌లో తూము రజినీకాంత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, తూము సంతోష్, ఎల్లారావు, సతీష్ గౌడ్, కర్రెమ్మ, ఇజాజ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కాలుష్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి గణేష్ లను పూజించాలి.

### గత 28 సంవత్సరాల నుండి వినాయక విగ్రహాన్ని పెట్టి పూజిస్తున్నాం

### పిఎన్ఆర్ కమిటీ అధ్యక్షుడు పొన్నాల నాగరాజు.

కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య) :



కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీ పిఎన్ఆర్ గల్లి కా గణేష్ కమిటీ లో గత 28 ఏళ్ల నుండి 5 కుటుంబాలు కలిసి వినాయక విగ్రహన్ని పెట్టి పూజిస్తున్నామని పిఎన్ఆర్ కమిటీ అధ్యక్షుడు పొన్నాల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా పొన్నాల నాగరాజు మాట్లాడుతూ “మట్టి గణపతినే పూజిద్దాం...రంగు విగ్రహాలాని మనేద్దం..మట్టి విగ్రహం ప్రకృతికి మేలు అని అన్నారు. నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేయడం అనేది మన పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి అత్యంత కీలకమైన అంశం అని, మన సంప్రదాయం మన బాధ్యత అని అన్నారు. కాలనీ వాళ్ళంతా కలిసికట్టుగా కమిటి ఒక షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ నిత్య పూజలు జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధీర్, ఠాకూర్, సోని, మనోహర్, మనస, గోలి అర్జున్ రావు, సీత, శ్రీనివాస్, కమిటి అధ్యక్షుడు సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు, సంధ్య పాలుగొన్నారు.

## మైలార్ దేవుపల్లి గణేష్ మండపాల్లో బొమ్మరాజు నరసింహ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని వివిధ గణేష్ మండపాలను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మైలార్ దేవుపల్లి కన్వీనర్ బొమ్మరాజు నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. మండప నిర్వాహకులు ఆయనకు శాలువాతో సత్కరించారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 119
గురువారం 17 సెప్టెంబర్ 2026

# కోస్గి పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలి

## - కాటేదాన్‌లో పోస్టర్ ఆవిష్కరణ.. టీఆర్ఎస్ శ్రేణులకు నీరుడు సర్వేష్ ముదిరాజ్ పిలుపు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో ఈ నెల 20న కోస్గి కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ పోస్టర్‌ను టీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజల సమస్యలు, సామాజిక న్యాయం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే పాంచజన్య కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో నిర్వహించే ఈ సభ ద్వారా భవిష్యత్ కార్యాచరణను ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి ఇంద్ర, మహిళా నాయకులు పూజారి ప్రవీణ్ కురుమతో పాటు లక్ష్మి, లలిత్ యాదవ్, రాజేష్ ముదిరాజ్, సాయి, తిమ్మప్ప, శ్రీను, సుశీల్, అఖిల్ కుమార్, రాము, బాలు, వెంకటేష్, హేమేంద్ర, వంశీ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## 100 అడుగుల రోడ్డు పనుల్లో జాప్యంపై సబితా ఇంద్రారెడ్డి ఫైర్

### - అధికారులకు కఠిన హెచ్చరిక.. మా ప్రభుత్వం ఉంటే ఇంత జాప్యం జరిగేది కాదు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :**
బండ్లగూడ నుంచి కిస్మత్‌పూర్ వరకు చేపట్టాల్సిన 100 అడుగుల రహదారి పనుల్లో తీవ్ర జాప్యంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. పనుల పరిస్థితిపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యవసరమైన రహదారి పనులను ఇలా నత్తనడకన సాగించడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని కఠినంగా ఆదేశించారు.“మా ప్రభుత్వం ఉంటే ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను జాప్యం చేయడం సరికాదు” అని సబితా ఇంద్రారెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

బండ్లగూడ--కిస్మత్‌పూర్ 100 అడుగుల రహదారి పనులపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, పనులను పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే జాప్యానికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి

**దేవరకొండ సెప్టెంబర్ 16 ( వార్తా వేదిక సూర్య):-**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన తిరుమల నగర్ కాలనీలో కొలువైన విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల నగర్ సహకార సంఘం కొండమల్లేపల్లి అధ్యక్షులు చిన మారయ్య , ఉపాధ్యక్షులు మీనా రెడ్డి ముఖ్య సలహాదారు నీలా లక్ష్మయ్య , ప్రధాన కార్యదర్శి ఆకుతోట లక్ష్మీ నారాయణ ట్రెజరర్ కామిశెట్టి శ్రీనివాస్ వార్డు సభ్యులు కరుణాకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీఏపల్లి మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణ రెడ్డి కొండమల్లేపల్లి సిపిఐ మండల కార్యదర్శి గు మ్మకొండ వెంకటరెడ్డి , శ్రీనివాస్ , యాదయ్య తదితరులు మేకల రాజేందర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.
ఈ పూజా కార్యక్రమంలో కాలనీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేనావత్ దసురు నాయక్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):-**
చందంపేట మండలంలోని బొడ్డోనితండా గ్రామానికి చెందిన (నాయక్) కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నేనావత్ దసురు నాయక్ గారు రెండు రోజుల క్రితం కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా 25,000రూ,, అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి పిల్లల చదువులకయ్యే ఖర్చు తానే చూసుకుంటానని హామీ ఇవ్వడమే కాకుండా భవిష్యత్తు లో వారి కుటుంబానికి ఏ అవసరం ఉన్నా అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించిన కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి
ఆయన వెంటా చందం పేట మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, సర్పంచ్ చిట్టెమ్మ లాల్ సింగ్, మాజీ సర్పంచ్ బాలు, మాజీ ఉప సర్పంచ్లు యాదయ్య, బాలు, డైరెక్టర్ అంకులయ్య, ఇప్ప తిరుపతి రెడ్డి, చాట్ల వెంకటయ్య, వార్డు సభ్యులు వెంకటాచారి, ఆంజనేయులు, చాట్ల బలరాం, బడేటి కిష్టయ్య, పోలగొని వెంకటయ్య, రమేష్, మరియు తదితరులు ఉన్నారు

# సీఐఎస్‌టీ--యూబీఏ కేజీఆర్‌సీఈటీ ఆధ్వర్యంలో చిల్కూర్ గ్రామంలో ఎకో-బర్నర్ ఏర్పాటు



**మొయినాబాద్, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :**
సీఐఎస్‌టీ--యూబీఏ కేజీఆర్‌సీఈటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిల్కూర్ గ్రామంలో ఎకో-బర్నర్ ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన సమస్యను సీఐఎస్‌టీ--యూబీఏ కేజీఆర్‌సీఈటీ విద్యార్థులు తమ సామాజిక ఆవిష్కరణ కార్యక్రమాల్లో భాగంగా గుర్తించారు. పత్తి కాడలను బహిరంగంగా కాల్చడం వల్ల ఏర్పడే పొగ, వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పరిష్కారాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు.ఈ సమస్య ఆధారంగా సీఐఎస్‌టీ కార్యక్రమ సహాయకులు శ్రీ బి. మోహన్ వెంకట్ సాయి కృష్ణ, నీతి ఆయోగ్ -- అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం) కమ్యూనిటీ ఇన్నోవేటర్ ఫెలోషిప్ (సీఐఎఫ్) కింద లభించిన ఫెలోషిప్ నిధుల సహకారంతో, సీఐఎస్‌టీ మార్గదర్శకత్వంలో ఎకో-బర్నర్ -- మొబైల్ కమ్యూనిటీ బయోచార్ యూనిట్ను అభివృద్ధి చేశారు.ఈ ఎకో-బర్నర్ ద్వారా పత్తి కాడలు వంటి వ్యవసాయ వ్యర్థాలను బహిరంగంగా కాల్చకుండా, నియంత్రిత ఉష్ణ ప్రక్రియ ద్వారా జీవ బొగ్గుగా (బయోచార్) మార్చే విధానాన్ని రూపొందించారు. ఈ యూనిట్‌ను సామూహిక ట్రాలీపై అమర్చడం ద్వారా ఒక పొలం నుంచి మరో పొలానికి, ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి సులభంగా తరలించవచ్చు. తద్వారా రైతులు సమూహంగా ఈ యూనిట్‌ను వినియోగించుకునేలా అభివృద్ధి చేశారు.ఈ ఎకో-బర్నర్‌ను చిల్కూర్ గ్రామంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో యూబీఏ ప్రాంతీయ సమన్వయకర్త డా. డి. ఎన్. దాష్, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యురాలు శ్రీమతి బి. శ్రావంతి రెడ్డి, కేజీఆర్‌సీఈటీ డైరెక్టర్ డా. రోహిత్ కందకట్ల, ఆవిష్కరణలు మరియు పారిశ్రామికత విభాగ డీన్ డా. పి. సంయుక్త, సీఐఎస్‌టీ అధిపతి శ్రీ బి. లింగం, శ్రీ బి. మోహన్ వెంకట్ సాయి కృష్ణ, శ్రీ జి. రవి కుమార్ మరియు ఇంజినీరింగ్ విఠౌట్ బోర్డర్స్ -- కేజీఆర్‌సీఈటీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు గుర్తించిన గ్రామీణ సమస్య నుంచి ప్రారంభమైన ఈ ఆవిష్కరణ, ఫెలోషిప్ నిధుల సహకారంతో ఒక నమూనా స్థాయి ఆలోచన నుంచి సమాజ స్థాయి పరిష్కారంగా అభివృద్ధి చెందింది.

## నిషేధిత జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలి

**కోదాడ, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):**
నిషేధిత జాబితాలో చేరిన రైతుల పట్టా భూములను వెంటనే విడుదల చేయాలని, జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ నాయకులు సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. భూములపై ఆంక్షల కారణంగా కుటుంబ అవసరాలు, పిల్లల వివాహాలు, వైద్య ఖర్చుల కోసం భూములను విక్రయించుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కరించాలని కోరారు.



కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాతాల రాంరెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, సైదేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, చాగంటి వెంకటేశ్వరరావు, కట్టా సతీష్, సంపెట బాలకృష్ణ, సాతులూరి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాక నర్సమ్మ మృతి: బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కర్నాటి విద్యాసాగర్

**నాంపల్లి సెప్టెంబర్ 16(వార్త వేదిక సూర్య)**
నలగొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పాక నర్సమ్మ (96) అనే వృద్ధురాలు బుధవారం వయోభారంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ గ్రామానికి చేరుకుని మృతురాలి పార్థివదేహానికి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ?10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏ కష్టం వచ్చినా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ భాషిపాక రాములు, మాద లచ్చయ్య, నేరేడుగొమ్ము సత్యనారాయణ, ఎడమ మల్లేష్, బుడిగపాక లక్ష్మయ్య, కలకొండ వెంకటయ్య, నేతల దేవేందర్, ఎరుకల ఆంజనేయులు, బాలకృష్ణ, ఎరుకల వెంకటయ్య, మల్లయ్య, శ్రీకాంత్, భారతమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు





**నాంపల్లి సెప్టెంబర్ 16(వార్త వేదిక సూర్య)**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నాంపల్లి మండల కేంద్రంలో నాంపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఖ. లింగారెడ్డి ఆధ్వర్యంలో, ఋ=దీ బృందంతో కలసి 'అరైవ్ అలైవ్' (ూతీతీఱజవ-ూశ్రీఱజవ) రోడ్డు భద్రతా అవగాహన సదస్సును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలు, వ్యాపారులు, వాహనదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలు, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రయాణాల్లో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ ఖ. లింగారెడ్డి మరియు ఋ=దీ అధికారులు మాట్లాడుతూ.. “వేగం కంటే ప్రాణం విలువైనది” అని, ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ సురక్షిత మార్గాలను అనుసరించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగుల్చుతుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులతో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలి.డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ప్రమాదకరమైన ఓవర్‌టేకింగ్‌లకు దూరంగా ఉండాలి.మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపరాదు.
రాత్రివేళల్లో హెడ్‌లైట్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలి. వర్షం, పొగమంచు సమయంలో వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి. బ్రేకులు, టైర్లు క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి.
వాహనాలు, ముందు వెళ్తున్న వాహనాల నుండి సురక్షిత దూరం పాటించాలి. పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలి. మండలంలో ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఋ=దీ బృందం, నాంపల్లి పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు మరియు వాహనదారులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## ప్లాస్టిక్ రహిత మంథనికీ సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ 5వ వార్డు సందర్శన

**మంథని ( వార్త వేదిక సూర్య ) :**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కూచిరాజ్‌పల్లి లోని దీజ, రాజ కాలని,డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతలు, శ్రీరామ్ నగర్ పలు వీధులలో రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్త, మురికి కాలువల్లోని వ్యర్థాలు, పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ తో కలిసి వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా పరిశీలించి పారిశుధ్య సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా శుభ్రత పనులు చేపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అలాగే వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహించే భోజన కార్యక్రమాలలో ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదు.వాటికి బదులుగా మోదుగు ఆకులతో తయారు చేసిన విస్తర్లు , పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు తదితర ప్లాస్టిక్ చెత్తను వినియోగించినట్లయితే, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆ చెత్తను తీసుక వెళ్లారని తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ప్లాస్టిక్ నివారణ చర్యల్లో భాగస్వాములై, ప్లాస్టిక్ రహిత మంథనిని నిర్మించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జై గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ పూజలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 16(వార్త వేదిక సూర్య)**



జై గణేష్ (ఫ్రెండ్స్) యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ పూజా కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమంలో తౌటం రాములు--లక్ష్మి, తౌటం రాజేష్--సాహితి, తౌటం సతీష్--కావ్య, తౌటం హర్ష వర్ధన్, తౌటం మోక్షిత్, తౌటం తేజాంశ్, తౌటం దేవాంశ్, తౌటం రాధమ్మ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి భక్తి, ఆనందోత్సాహాల మధ్య గణనాథునికి పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణపతి స్వామివారి కృపతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్థించారు. గణేష్ ఉత్సవాలను కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**కోదాడ: మఠంపల్లి, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):**
విద్యుత్ షాక్‌కు గురై ఓ రైతు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండెబోయిన శ్రీనివాస్ యాదవ్ (29) తన పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏబీ స్విచ్‌ను ఆన్--ఆఫ్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో చౌటుపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

## జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేయొద్దు

**కోదాడ , సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):**



జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేయకుండా, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి, జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల వివరాలను ప్రకటించి, నోటిఫికేషన్లు, పరీక్షలు, నియామకాలకు స్పష్టమైన తేదీలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అన్నారు. జాబ్ మేళాలు నిర్వహించడం మాత్రమే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కాదని, శాశ్వత ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్లు, ఆరె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు బానోత్ వెంకన్న, మూడ్ క్రిష్ణ, మాజీ జడ్పీటీసీ నవీలే రాంకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్



## విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

### సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలకు అవగాహన

### ఎస్ఐ.సంపత్

గట్టుప్పల.వార్త వేదిక సూర్య:

విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముందుకు సాగాలని ఎస్సై సంపత్ తెలిపారు. బుధవారం గట్టుప్పల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా విద్యార్థులకు అవగా

హన కల్పించారు. ఎస్సై సంపత్ మాట్లాడుతూ యువత విద్యార్థులు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు చెడు వ్యాసానాలకు దూరంగా ఉండాలని కోరారు. ఫోన్లో ఆన్లైన్ గేమ్స్ అడవద్దని విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ దూరంగా ఉండాలని సైబర్ నేరగాళు ఫోన్లో లింక్స్ పంపించిన వాటిని ఓపెన్ చేయొద్దని తెలిపారు.దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిధిలోని ఎక్కడైన బెల్టుషాపులో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థినికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం

### పట్టుదలతో చదివి మంచి డాక్టర్ కావాలి. సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య):-



నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఆదిరాల పరమేష్ కుమార్తె రూప ఇటీవల కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఇటీవల తండ్రి మరణంతో రూప చదువుకు ఎవరు సహకరిస్తారని సంశమంలో పడింది. కుటుంబ సభ్యులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ దృష్టికి తీసుకురాగా 30వేల రూపాయలు సేకరించి బుదవారం సర్పంచి పసునూరు యుగంధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు .ఈ సందర్భంగా కొండమల్లేపల్లి సర్పంచ్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి భవిష్యత్తులో మంచి వైద్యురాలివి కావాలని ఆదిరాల రూపకు కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని చదువు కోసం ఇలాంటి స్వచ్ఛంద సంస్థలను సంప్రదించాలని భవిష్యత్తులో కూడా సహకరిస్తారని సూచించారు. కే.ఎం.పీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో కొడిదల వెంకటయ్య, ఏరుకొండ రాము, కూన భానుచందర్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి ,ఎండి లతీఫ్, దండు రవికుమార్, బొడ్డుపల్లి మల్లికార్జున్, బిజిలీ లింగం ,అందుగుల వెంకటేష్, వస్కుల శ్రీను, పర్వతం కొండల్ ,పాల్వాయి సైదులు, వస్కుల ప్రవీణ్, అందుగుల పరమేష్, వెంకటేష్ ,వసుకుల వాస్కుల శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రావుల శ్రీను కి ఘనంగా సన్మానం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 16 (వార్తా వేదిక సూర్య )



అంతర్జాతీయ ఓజోన్ డే సందర్భంగా ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో ని సత్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అంతర్జాతీయ ఓజోన్ డే అవగాహన సదస్సులో ప్రకృతి ప్రేమికుడు రావుల శ్రీను కి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నేలపట్ల నరేష్, ఎంఈఓ మల్లేశం, డాక్టర్ తోట నరసింహ చారి, ఫారెస్ట్ రేంజ్ అధికారి కె సుచరిత ,జె రమేష్, కోణం రమేష్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు భూములు కేటాయించి న్యాయం చేయాలి

### - బీఆర్ఎస్ కొండమల్లెపల్లి మండల మాజీ అధ్యక్షులు రమావత్ దాస్రూ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 16 ( వార్తా వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండలంలోని దేవరోని తండాకు చెందిన గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుంచి తొలగించకుండా, వారికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ కొండమల్లెపల్లి మండల మాజీ అధ్యక్షులు రమావత్ దాస్రూ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.దేవరకొండ పట్టణంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లెపల్లి మండలం దేవరోని తండాకు చెందిన గిరిజన కుటుంబాలు తమ తండా పరిధిలోని భూముల్లో ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గుమ్మడిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 86లో ఉన్న భూముల్లో తమకు అనుకూలంగా ఉన్న భూమిని కేటాయించాలి ఆయన కోరారు.తమ కుటుంబాలు తరతరాలుగా భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నప్పటికీ ఇప్పటివరకు వేరు భూమిలోకి మార్చడానికి అధికారులు చూస్తున్నారు అని ఆయన అన్నారు.భూస్వాముల భూములు ఉంచుకొని, పేద గిరిజనుల భూములు కేటాయించాలని చేస్తున్నారని ఆయన అన్నారు.తమకు భూమిని కేటాయిస్తే వ్యవసాయంపై ఆధారపడి కష్టపడి జీవనం సాగించడంతో పాటు, తండాకు అవసరమైన అభివృద్ధి



కార్యక్రమాలు చేపట్టుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఇప్పటికే పిటిషన్ అందజేశామని, గిరిజన భూములకు సంబంధించిన అంశాలపై న్యాయపరమైన సహాయం పొందేందుకు జీటీ లాయర్‌ను కలవాలని సూచించినట్లు తెలిపారు.గిరిజన కుటుంబాలకు వారి తండాకు దూరంగా కాకుండా, తమ జీవనానికి అనుకూలమైన భూమిని కేటాయించి, భూ హక్కులు కల్పించాలని రమావత్ దాస్రూ నాయక్ కోరారు. అధికారులు ఈ సమస్యను పరిశీలించి న్యాయబద్ధంగా పరిష్కరించి గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, ఇస్లావత్ గోవింద్,ఇ . రవీందర్, ఇ . శంకర్, గోపాల్, వినోద్, ఇ . కుమార్, ఇ . బిక్ష, ఇ . భాను, ఇ . శ్రీనివాస్, ఇ . నర్సింహారావు, ఇ.రవి తదితరులు ఉన్నారు.

## హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పోతేం సహదేవుడు మాదిగ

దేవరకొండ సెప్టెంబర్ 16 (వార్తా వేదిక సూర్య ):-

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు దేవరకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కల్పిత అంశాలతో పుస్తకం రాసి ఈ నెల 18న విడుదల చేస్తానని ప్రకటించిన హమర ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పోతేం సహదేవుడు మాదిగ డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఔన్నత్యానికి చరిత్రకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హమార ప్రసాద్ రచించిన పుస్తకాన్ని నిషేధించాలని, ప్రసాద్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి యేసయ్య,జిల్లా కార్యదర్శి కొండ్రపల్లి నాగేష్,ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ మాతంగి హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, కొండ్రపల్లి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు,ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ కొండ్రపల్లి నగేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు, అంకురి నాగరాజు, అంకురి అరుణ్, ఎమ్మార్పీఎస్ చందంపేట మండల అధ్యక్షులు పగిడిమర్రి రవీందర్ మాదిగ,మరియు వి హెచ్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యువ ఆపద మిత్ర స్కీమ్ ద్వారా ఫస్ట్ బ్యాచ్ శిక్షణ ప్రారంభం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 16 (వార్తా వేదిక సూర్య )

12 వ బెటాలియన్ అన్నేపర్తి, కమాండెంట్ బి. రామకృష్ణ ఆధ్వర్యంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..యువతకు విపత్తుల సమయంలో ప్రజలకు సహాయం అందించడం, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపట్టడం, వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక రక్షణ చర్యలపై ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది శిక్షణ అందించారు.

ఈ సందర్భంగా 12 వ బెటాలియనలో జరిగిన శిక్షణా కార్యక్రమం లో మొత్తం 103 మంది (వై.ఏ.ఎం.ఎస్) వాలంటీర్లు పాల్గొన్నారు. శిక్షణ పొందుతున్న యువత కు అవసరమైన రక్షణ పరికరాలు, కిట్లు అందజేశారు. విపత్తు సమయంలో పోలీస్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలకు సహాయకులుగా యువ ఆపద మిత్రులు పనిచేసే విధంగా వారికి ప్రాక్టికల్ శిక్షణ కూడా అందిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఎం. గౌతమ్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింగ్ వెంకన్న, కె. మహేందర్, టి. సురేష్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఆర్ షర్మిలా దేవి, నితిన్ గౌతమ్ ఆర్ ఐ వై. రవీందర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎం. రమణ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.ఎస్.డి.ఆర్.ఎఫ్ టి.జి.ఎస్.పి అధికారులు, సిబ్బంది, శిక్షణ పొందుతున్న యువత పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి




### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### జిల్లా పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 16 (వార్తా వేదిక సూర్య )

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, పెట్రోలింగ్, ఇతర విధుల్లో సిబ్బంది నిరంతరం విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వర్షాకాలంలో పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రక్షణ పరికరాలు తదితరాలను అందుబాటులో ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐలు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ బొజ్జ ఆనంద్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 16 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ పట్టణ కేంద్రంలో కేశరాజుపల్లికి చెందిన వ్యవసాయ కుటుంబం బొజ్జ వెంకటయ్య, పుష్పమ్మ రెండవ కుమారుడు బొజ్జ ఆనంద్ చిన్నతనం నుండి ఎంతో పట్టుదలతో తను అనుకున్న పనులలో నిమగ్న మై ఆ పని సాధించి పెట్టేదాకా పట్టు వదలని విక్రమార్కుడు. తను చిన్నప్పటినుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యంలో విజయం సాధించే దిశగా ముందు అడుగులు వేస్తూ ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొని నిలబడే మనస్తత్వం కలిగిన వ్యక్తి రేయి, పగలు కష్టపడి నేడు ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ పట్టా అందుకున్న నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి బొజ్జ ఆనంద్ తన ప్రాథమిక విద్యాభ్యాసం కేశరాజు పల్లి. పాఠశాలలో పదవ తరగతి చదివి ఆపై చదువులకు నల్లగొండ పట్టణంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఉన్నతమైన చదువులకు హైదరాబాద్ లో ఉండి ఎంతో కష్టపడి అద్దె రూమ్ లో ఉండి చదువు మీద మక్కువ పెంచుకొని



పీహెచ్డీ పూర్తి చేయాలని కసి పెంచుకొని ఎన్నో కష్టాలు పడి పీహెచ్డీ పూర్తి చేసుకుని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ చాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా మరియు వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం మరియు ముఖ్య అతిథి భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్లా చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టాను అందుకున్నారు. బొజ్జ ఆనంద్ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులకి, తన అన్న అనిల్ కుమార్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసారు.

తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ గుండా ప్రభాకర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం జియాలాజీ ప్రొఫెసర్ గుండా ప్రభాకర్ పర్యవేక్షణలో కనగల్లు, గుర్రంపోడు మండలాల్లో హైడ్రోజియాలాజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ పొటెన్షియల్ జోన్లలో ఫ్లోరైడ్,నైట్రేట్,సోడియం స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించి తగు నివారణ చర్యలను సూచించి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి థీసిస్ ను సమర్పించినందుకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఆనంద్ ప్రస్తుతం నల్లగొండ మైన్ జియాలజీ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు.

డాక్టరేట్ పట్టా సాధించినందుకు తన కు విద్యాభ్యాసం బోధించిన ఉపాధ్యాయులు, లెక్చరర్స్, ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, రక్తసంబంధులు గ్రామస్తులు స్నేహితులు అభినందించారు



## గుడిపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడిగా ఎర్ర కిరణ్

దేవరకొండ సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య ):-

గుడిపల్లి మండల నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎర్ర కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజున గుడిపల్లి మండల కేంద్రంలో మండలఇన్చార్జి మారుపాక గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ సమాజంలో కులం అసమానతలు తొలగిస్తూ మందకృష్ణ నాయకత్వంలో పనిచేస్తూ ప్రతి మాదిగ బిడ్డకు ఆపద ఉందంటే ముందుగా ఉంటూ పని చేస్తానని నాపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల అధికార ప్రతినిధిగా ఎర్ర మధు ఎర్ర ఉపాధ్యక్షులుగా యాదగిరి,లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శిగా వినోద్ హరి ఇంకా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మడుపు శ్రీనివాస్ మాదిగ కో ఇన్చార్జ్ ఏడుకొండలు పీఏ పల్లి మండల అధ్యక్షులు సతీష్ ఎర్ర వెంకటేశ్వర్లు కొమ్ముగిరి బాబు తదితరులు పాల్గొన్నారు

## పల్లా సుధీర్‌రెడ్డి 10వ రోజు కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మండలంలోని పడమట్ పల్లి గ్రామానికి చెందిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి గారి కుమారుడు పల్లా సుధీర్ రెడ్డి గారి 10వ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో చందంపేట మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప ప్రవీణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకులు, మరియు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఉద్యమం మానవహక్కుల సంజీవని మొక్క

దేవరకొండ సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ):-



నల్గొండ జిల్లా పీఏపల్లి మండల ఎంఆర్పిఎస్ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన సతీష్ మాదిగ గారికి ఉద్యమాభి వందనాలు తెలియజేస్తూ శాలువాతో దండోరా ఉద్యమనేత, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు, నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ముదిగొండ ఎల్లేష్ మాదిగ సన్మానించారు, భారతదేశంలో దండోరా ఉద్యమం ఎన్నో మానవ సమస్యల పై పోరాటం చేసిన ఉద్యమాలకు జీవం పోసిన మానవ హక్కుల సంజీవ మొక్కని అన్నారు, యువతరం ఉద్యమంలో చురకైన పాత్ర పోషించాలని అన్నారు, అసమానతల మీద అవమానాల మీద అంటరానితనం మీద యువతరం ముందంజలో ఉండి పోరాటాలు చేయాలని అన్నారు, కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందికటే వెంకటేష్, జుట్టు మహేందర్, వంకేశ్వరం రాజేష్ టోనిబాయ్ తదితరులు పాల్గొన్నారు

## సామాన్యుల రైలు కోసం సామాజిక నేతల మద్దతు

### మందకృష్ణ మాదిగ, ఆర్.కృష్ణయ్యలను కలిసిన సూర్యాపేట రైల్వే సాధన సమితి

### కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని నేతల హామీ

### రెండు నెలలుగా కొనసాగుతున్న రైల్వే ఉద్యమానికి సంఘీభావం

కోదాడ,సూర్యాపేట, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య ):





సూర్యాపేటకు సామాన్యుల రైలు సాధించేందుకు కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి సామాజిక ఉద్యమ నేతల మద్దతు లభించింది. సూర్యాపేట రైల్వే సాధన సమితి ప్రతినిధులు బుధవారం మాదిగ దండోరా వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆర్.కృష్ణయ్యలను వేర్వేరుగా కలిసి రైల్వే సాధన ఉద్యమానికి సంఘీభావం ప్రకటించాలని కోరారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాల్సిన అవసరాన్ని వివరిస్తూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు సానుకూలంగా స్పందిస్తూ, సూర్యాపేట రైల్వే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, సంబంధిత కేంద్ర మంత్రితో మాట్లాడతామని హామీ ఇచ్చినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు.



# యాదాద్రి భువనగిరి

## భూగర్భ జలాల పునరుద్ధరణకు
# ఫార్మ్కుంట నిర్మాణం ఎంతో ఉపయోగకరం

**- ఎస్ లింగోటం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ**

**- గ్రామంలో ఫార్మ్ కుంట నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ ప్రదీప్ జీ**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 16, వార్తా వేదిక సూర్య:** వ్యవసాయంలో నీటి నిల్వను పెంచడానికి, భూగర్భ జలాల పునరుద్ధరణకు ఫార్మ్ కుంట నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని స్వాముల వారి లింగోటం గ్రామసర్పంచ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ భీమిడి ప్రదీప్ జీ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలంఎస్. లింగోటం గ్రామంలో శివుని బావి చెల్క లో జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫార్మ్ కుంట నిర్మాణానికి గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వర్షం ఎప్పుడు పడుతుందో మన చేతుల్లో ఉండకపోవచ్చు కానీ, పడిన వర్షపు నీటిని ఎలా సంరక్షించుకోవాలో మాత్రం మన చేతుల్లోనే ఉంది" అనే ఆలోచనతో గ్రామంలో నీటి సంరక్షణ కోసం ఈ ఫార్మ్ కుంట నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పడిన ప్రతి చుక్క వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా సంరక్షించుకోవడం కోసం ఫార్మ్ కుంట ఉపయోగపడుతుందని తెలిపారు. ఫార్మ్ కుంటల నిర్మాణం ద్వారా వర్షం వచ్చిన సమయంలో పొలాల నుంచి బయటకు వెళ్లే నీటిని కుంటల్లో నిల్వ చేయడంతో, ఆ నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల పెంపునకు, నేలలో తేమ నిల్వకు, పంటలకు అవసరమైన నీటి లభ్యతకు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కసారి బారీ వర్షం పడినప్పుడు ఆ నీటిని పూర్తిగా బయటకు వెళ్లనివ్వకుండా, గ్రామ పరిధిలోనే నిల్వ చేయడం వల్ల బోర్లు, బావుల్లో భూగర్భ జలాల స్థాయి మెరుగుపడే అవకాశం ఉంటుందనీ,పంట పొలాల్లో తేమ ఎక్కువ కాలం నిలిచి, వర్షాధార వ్యవసాయం చేసే రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. రైతుల భవిష్యత్తు, గ్రామంలో నీటి లభ్యత, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి ఫార్మ్ కుంటల నిర్మాణాలు మరింతగా చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాతరాజు ధనంజయ్య, గ్రామ సెక్రటరీ మచ్చగిరి, వార్డు సభ్యులు ఉప్పు వీరేశం, పిట్టల సదానందం, శోభ, పల్చం శంకరయ్య, బాతరాజు లింగస్వామి, చగనగోని సుశీల, తూర్పింటి సుజాత, షేగురి లింగస్వామి, రాధారపు సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కళమ్మ, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తంగడిపల్లిలో ఘనంగా అన్నప్రసాద వితరణ
## ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొగుదాల పవని రమేష్ గౌడ్





**చౌటుప్పల్ సెప్టెంబర్ 16 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో టీం ఎంఆర్జి యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగడిపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక కౌన్సిలర్, ఎమ్మార్జీ టీం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సేవా సంకల్పం కార్యక్రమాలను విజయవంతం చేయండి

**మోత్కూరు, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బీజేపీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప అభియాన్ "అనే పేరుతో కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు బిజెపి ఎన్.ఆర్ ఐ, సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ బి.చంద్రశేఖర్ తెలిపారు .బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు భారత దేశ ప్రధానిగా 12 సంవత్సరాల పాటు ఏకధాటిగా ప్రజా పాలన కొనసాగిస్తూనే దేశంలో నెలకొన్న అనేక విపత్తుకర పరిస్థితులను పరిష్కారం చేశారన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జాతీయ జెండాలను ఆవిష్కరించి సాయంత్రం 6 గంటలకు దేశ వ్యాప్తంగా అన్ని దేవాలయాలల్లో ఆశీర్వాదం దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి,సేవా రంగంలో ఉన్న వారిని కలిసి వారికి సత్కారం, రక్తదానం, స్వచ్ భారత్ పేరిట కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు సహకరించాలని, విజయవంతం చేయాలని కోరారు.

## గణేష్ నిమజ్జనానికి గోధుమ కుంట
## చెరువును పరిశీలించిన సీ.ఐ

**రాజపేట మండలం, వార్త వేదిక సూర్య. సెప్టెంబర్ 16:** రాజపేట మండల పరిధిలోని బొందుగుల గ్రామంలోని గోధుమ కుంట చెరువును స్థలాన్ని పరిశీలించిన ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాదాస్ శంకర్ గౌడ్ వారు మాట్లాడుతూ రాజు కొండ పోలీస్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు గణేష్ నిమజ్జనాన్ని తగు ఏర్పాట్లు పరిశీలిస్తున్నామని ఈరోజు అనగా బుధవారం గణేష్ నిమజ్జనానికి తగు ఏర్పాట్లు పరిశీలన చేశామని గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు గుర్తించి చెరువును స్థలాన్ని పరిశీలించామని ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ నుండి భారీ కేడ్ల,ను క్రేను, లైటింగ్ మంచినీటి వసతిని ఇతర అవసరమైన వసతులను ఏర్పాటు చేయడం కోసం వివిధ అంశాల,పై మాట్లాడమని సీఐ శంకర్ గౌడ్ అన్నారు, కార్యక్రమంలోఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్,బిజన బాలమణి భాస్కర్, ఆలేరు తహసిల్దార్ ఏంమాంజనేయులు, ఆలేరు ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, బొద్దుగుల సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 16 వార్త వేదిక సూర్య** తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామం లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు వాకిటి సాయిరెడ్డి స్తూపానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వల్లే దున్నే వాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరి విముక్తి కలిగిందని, వేలాది గ్రామాలు నిజాం కబంధహ స్తాల నుండి విముక్తి చెందాయని, సాయుధ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని వారి చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు కమ్యూనిస్టులంతా కృషి చేయాలని, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం నిబద్ధత త్యాగనిరతి ప్రజ లందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని, రాచరికనికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు జరుగు తున్నాయని దీనిని మేధావులంతా తిప్పికొట్టాలని కోరారు,చరిత్ర పుటల్లో నిలిచిపోయిన చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదని,అ వాస్తవ చరిత్ర ఎన్నటికీ నిలవదని, ప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ నెల 17 న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ నాయకులు కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, రోషణగారి అంజయ్య,కుంటి పాపయ్య,దాసరి కృష్ణ, ఉబ్బు సుదర్శన్, దాసరి యాదయ్య, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలు



**వలిగొండ : సెప్టెంబర్ 16 ( వార్తావేదిక సూర్య ):** సిపిఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా వలిగొండ మండల అరూరు గ్రామంలో జక్కడి రంగారెడ్డి స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి నినాదంతో,లక్షల ఎకరాల భూ పంపిణీ చేశామని,నేడు ఆపోరటస్ఫూర్తితో అన్యాక్రాంతమయితున్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేస్తు భూ పోరాటాలు కొనసాగిస్తున్నామని అన్నారు. పేదల కోసం మరిన్ని భూ పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, అమరుల జీవిత చరిత్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని, సాయుధ పోరాట వీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల సాయికుమార్, బుర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**మూటకొండూరు వార్తా వేదిక సూర్య సెప్టెంబర్ 16.** మూటకొండూరు మండల పరిధిలోని, ముత్తిరెడ్డిగూడెం. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎరుకల సత్తయ్య, కళ్యాణ్ సుమన్ కుటుంబాల కు బిర్ల, ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కేజీల బియ్యాన్ని, బిర్ల, ఫౌండేషన్ సభ్యులు కంచర్ల మధు, కుటుంబాలను పరామర్శించి వారి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బుడిగే బాలరాజు, కాంగ్రెస్ పార్టీ, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె ముంతల సంతోష్, మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ ల సభ్యులకు బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు.

# వృద్ధ మహిళ అదృశ్యం



**వలిగొండ: సెప్టెంబర్ 16 ( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వృద్ధ మహిళ కనిపించకుండా పోయినది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదారి నర్సమ్మ, భర్త రామయ్య, వయస్సు 76 సంవత్సరాలు. ఈనెల 11న ఇంటి నుండి బయటకు వెళ్లిన అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం పరిసర ప్రాంతాలలో మరియు బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. కుమారుడు ఇచ్చిన దరాఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కనిపించకుండా పోయిన వృద్ధ మహిళ ఆచూకీ తెలిసిన వారు లేదా ఆమెను ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే 8712662484, 8712662810 ఫోన్ నెంబర్లలో వలిగొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

# వీర వనితుల స్ఫూర్తి యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

**- నేడు గ్రామానికి గోరేటి,వెంకన్న**



**ఆలేరు వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 16:** బుధవారం రోజున ఆలేరు మండల పరిధిలోని గుండ్ల గూడెం గ్రామంలో 5వ గ్రామ శాఖ సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకుల చేత బట్టి పురుషులతో సమానంగా నైజాం సర్కార్కు భూస్వాములకు జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనితలు ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి లాంటి అనేకమంది వీరవనితల జీవితాలను నేటి మహిళలకు యువతకు వారి జీవిత చరిత్రను అందించడం కోసం సెప్టెంబర్ 17న అఖిల భారత మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15- 9 -2026 లో ప్రారంభమైన వీరనారీమణులు స్ఫూర్తి చిహ్నాలను దర్శించి వారికి నివాళులర్పిస్తూ రేపు 17న సాయంత్రం ఐదు గంటలకు విప్లవ వీరనారి ఆరుట్ల కమలాదేవి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అక్కడ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన ఆరుట్ల కమలాదేవి మహిళల సాయిధ పోరాటాలు చేయడమే కాదు మహిళలకు విద్య కూడా అందించాలి సంకల్పంతో ఒక చిన్న గదిలో రజాకారుల భూసాములు కంటి పడకుండా పాఠశాల నిర్వహించి విద్య నేర్పించి తెలంగాణ సావిత్రిబాయి అని కొనియాడారు. అనంతరం గుండ్ల గూడెం గ్రామంలో మహిళా కమిటీని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులుగా చెక్కిళ్ల ఉపేంద్ర, కలమ్మ కమిటీ సభ్యులు ఉపేంద్ర కళావతి అందాలు సులోచన సవిత సంతోష బీమా గాని మహేశ్వరి, చెక్కిళ్ల ఊర్వసి, మేకల జంగమ్మ ఎర్ర సుగుణ మహిళలు ఎన్నికైనారు.

## మృతుడు కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ బియ్యం పంపిణీ



**మూటకొండూరు మండలం, వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 16:** కళ్లెం సుమన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కేజీల బియ్యాన్ని వారి కు టుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, బొడిగె బిక్షపతి, పిఎసిఎస్ డైరెక్టర్ పంతుల భూపాలు, ఎరుకలి యాదగిరి, పంతుల రవీందర్, ఐదో వార్డు సభ్యులు కొండపల్లి శ్రీనివాస్, సిద్ధి రాములు గుర్రాల వెంకన్న, కాటిక స్వామి, బచ్చే లింగస్వామి, మృతుల కుటుంబాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీల సమస్యలు పరిష్కరించాలి. ఎన్నికల హామీలను అమలు చేయాలి!

**ఏయ్ కేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజాడి కుమార్**

**ఇపాటజిల్లా నాయకులు రేగు శ్రీశైలం**



**ఆలేరు( వార్తవేదిక సూర్య) సెప్టెంబర్ 16:** రాష్ట్రంలో దేశంలో రైతులు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు తక్షణమే పరిశీలించాలని ఈ నెల 28 29 30 ఖమ్మం లో ఏ,ఐ కేఎం,ఎస్ ఆధ్వర్యంలో, నిర్వహించే,జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రం,లోని మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెజాడి కుమార్, రేగు శ్రీశైలం, మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి అవసరమైన సమయంలో రైతు భరోసా నిధులను విడుదలలో ఆలస్యం చేయడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర రుణభారం నుంచి ఉపశమనం సాగునీరు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఎన్నికల. సమయంలో రైతులు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని బెజ్జాడి కుమార్ అన్నారు . వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవున ఉపాధి కనీస వేతనాలు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో కూలీలు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రస్తావించకుండా వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఆయన అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు , ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈరోజు కార్యక్రమం,లో సంఘం నాయకులు మేకల వెంకటేష్, ఆర్ ఉదయ్ , బి నరసింహులు, కే కృష్ణయ్య ,బి సిద్ధులు, ఏ రంజిత్, బి కొమురయ్య , పి మల్లయ్య, ఏం ఉపేందర్, డి రవి, బి మహేందర్, కే నరసింహులు, బిక్షపతి, బి సామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్**



**మోత్కూరు, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య):** విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎ స్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ఆరోపించారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని కె.ఆర్ భవనంలో ఏఐఎస్ఎఫ్ మండల మహాస భను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు గత 4 నుంచి సకాలంలో రాకపోవడం వల్ల రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భీమవరపు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జిట్టా గౌతమ్ ఉపాధ్యక్షులుగా ఈ జిట్టా మహావీర్ సహాయ కార్యదర్శిగా సువ్వి కర్ణాకర్ కోశాధికారిగా బండారి రోహిత్ ఎన్నికైనట్లు శాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా,మండల. నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్ నాయకులు గొలుసుల జగన్ బండారు దుర్గ ప్రసాద్ రావుల నవదీప్ ఉప్పల ఈశ్వర్ మేడబోయిన చరణ్ కోక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ప్రారంభం

**స్థానికంగానే నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు అందుబాటులోకి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 16 , వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. గతంలో నాణ్యమైన వస్త్రాలు, ఇతర వస్తువుల కొనుగోలు కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం పట్టణంలోనే వివిధ బ్రాండెడ్ వస్త్రాలు, నూతన మోడల్స్ అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్తువులు లభించే అవకాశం ఏర్పడిందన్నారు. వ్యాపారులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. షాపింగ్ మాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, 18వ వార్డు కౌన్సిలర్ పాశం అమరేందర్, కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్, మహమ్మద్ రఫీ ఉద్దీన్, గౌరీ, గుమ్మడెల్లి రమేష్, రాజు, చౌదరి బ్రదర్స్ వస్త్ర యాజమాన్యం, స్థానిక ప్రజలు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 119 || గురువారం || సెప్టెంబర్, 17, 2026



# యాదాద్రి భువనగిరి

## 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలించిన పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్







**చౌటుప్పల్ సెప్టెంబర్ 16 వార్త వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ బంగారు గడ్డలోని చౌటుప్పల్ 100 పడకల ఆసుపత్రిని బుధవారం మున్సిపల్ చైర్మన్ బహుదల పావని రమేష్ గౌడ్, పనులను పరిశీలించారు. ఆస్పత్రిలో లహరి గోడలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో చౌటుప్పల్ నారాయణపురం మండలాలకు ప్రజలకు 100 పడకల ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడు తుందని ఆమె అన్నారు రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారు. త్వరలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆసుపత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, దానికి అనుసంధానంగా ఉన్న రోడ్డు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ మీరాబాయి, కౌన్సిలర్ హన్ను భాయ్, కో–ఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, షాదీఖానా చైర్పర్సన్ ఎండి కరీం , వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు మరియు నాయకులు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్ నీటిపారుదల శాఖ ఈఈగా ఎర్రోళ్ల వెంకట్‌స్వామి బాధ్యతల స్వీకరణ





**జగదేవ్ పూర్ సెప్టెంబర్ 16 వార్త వేదిక సూర్య :** జగదేవ్‌పూర్ ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా ఎర్రోళ్ల వెంకట్‌స్వామి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ (జజు) రవీందర్, రామగుండం సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ (రాజు), రఘునాథ్ ప్రసాద్, ఖుర్షీద్, పలువురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఐజుజు), ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఈఈ వెంకట్‌స్వామి మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు సకాలంలో నీరందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం లో రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు ధనావత్ మోహన్ బాబు నాయక్, లప్ప నాయక్ తండ మాజీ సర్పంచ్, దిరావత్ శంకర్ నాయక్, సూపర్ వార్డు మెంబెర్ ధనావత్ మంగు నాయక్ పాల్గొని శాలువాతో సన్మానించారు.

## భక్తి శ్రద్ధలతో గణనాధునికి ప్రత్యేక పూజలు

**మోత్కూరు, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పనకబండ గ్రామంలో భీమాసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడికి వద్ద బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో. పోన్నె బోయిన రాములు కళమ్మపోన్నెబోయిన మత్స్యగిరి, పోన్నె బోయిన దుర్గ భవాని పోన్నెబోయిన మణెమ్మ పంగ పద్మ విష్ణు బత్తిని రాములమ్మ రాధారపు కల్పన పోన్నెబోయిన ఉప్పమ్మ పైళ్ల మంజుల ,అన్నెబోయిన బాలమ్మ రాధారపు పార్వతమ్మ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.. శ్రీ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం.. మోత్కూరు, సెప్టెంబర్ 16 ( తెలుగు ప్రభ ): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పాత బస్టాండ్ లో శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి మండపం వద్ద స్థానికుడు బుర్ర వెంకన్నబిబి సుమతి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నెపు రెడ్డి నరేష్,, గోపాల్ దాస్ సాయి, బైరు యాకస్వామి, మత్స్యగిరి ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.,

## మరణించిన రైతుల వివరాలను నమోదు చేయించుకోవాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య):**
ఈ ఏడాది ఆగస్టు 14 తర్వాత ఇప్పటివరకు ఎవరైనా రైతులు మరణిస్తే వారి వివరాలను సంభందిత ఏఈఓల వద్ద నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి వడ్డేమాన్ కీర్తి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 ఆగస్టు 14 నుండి ఇప్పటివరకు ఎవరైనా రైతులు మరణించినట్లయితే 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పట్టాదారులై, 2025 సంవత్సరంలో నమోదు ఉన్న రైతుల సంబంధిత నామిని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి మరణించిన తేదీ నమోదు చేయించుకోవాలని కోరారు. రైతుల మరణించిన తేదీని ఏ ప్రదేశంలో ఏలా మరణించారని అనే విషయాలు నమోదు చేయించుకోవాలన్నారు.



మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా !
అయితే మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 1000 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183
AD SIZE: 100 MM X 80 MM

# కోదాడలో 19న మెగా జాబ్ మేళా

**- ఇంచార్జి కలెక్టర్ భాస్కరరావు**

**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 16,వార్త వేదిక సూర్య :** పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు కోదాడ, సెప్టెంబర్ 16: నిరుద్యోగ యువతకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 19న కోదాడలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.

మెగా జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని చివరి సంవత్సరం విద్యార్థులతో పాటు డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, ఇతర కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు, అర్హత కలిగిన ఉద్యోగార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐలు, ఇతర విద్యాసంస్థలు, పరిశ్రమలతో సమన్వయం చేసుకుంటూ అధిక సంఖ్యలో అభ్యర్థులను భాగస్వామ్యం చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఒకే వేదికపై వివిధ కంపెనీల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలుసుకునే అవకాశం యువతకు లభిస్తుందని ఆయన తెలిపారు. అర్హత ఉన్న ప్రతి యువతీ యువకుడు మెగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు కోరారు.



# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- మధ్యాహ్న భోజన వంట కార్మికుల ఒక్కరోజు దీక్ష..**

**-ఏఐటీయూసీ డిమాండ్**



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 16,వార్త వేదిక సూర్య :**మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.10 వేల గౌరవ వేతనాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వంట కార్మికులు ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఇమ్రాన్ దీక్షను ప్రారంభించి మాట్లాడారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం వండి అందిస్తూ కీలక సేవలు అందిస్తున్న వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. 2023--24 విద్యా సంవత్సరానికి సంబంధించిన తొమ్మిది నెలల పెండింగ్ బిల్లులతో పాటు ప్రస్తుతం బకాయిలో ఉన్న అన్ని బిల్లులను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.

### సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం అమలు చేస్తే స్థానికంగా పనిచేస్తున్న వేలాది మంది వంట కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఇమ్రాన్ అన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి ప్రస్తుతం కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. వంట కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మరింత విస్తృతమైన ఉద్యమాన్ని చేపడతామని ఇమ్రాన్ హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గనబోయిన వెంకటేష్, జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు రాజమణి, బచ్చమ్మ, శ్యామ్, పద్మ, రజిత, మంజుల, అరుణ, లీలా, అండాలు, సుమీల, వరమ్మ, వీరాస్వామి, హరిత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు సబ్ రిజిస్టర్ గా అంబేద్కర్ బాధ్యతలు



**మోత్కూరు,సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు సబ్ రిజిస్టర్ గా అంబేద్కర్ నియామకమయ్యారు. సూర్యాపేట నుంచి బదిలీపై మోత్కూరుకు వచ్చారు. బుధవారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అంబేద్కర్ ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు .గత రెండేళ్లుగా ఇంచార్జి సబ్ రిజిస్టార్ తో కొనసాగడంతో గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డగూడూరు మోత్కూరు మండలాలకు చెందిన క్రయ విక్రదారులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పూర్తిస్థాయి సబ్ రిజిస్టార్ నియామకంతో క్రయ విక్రయదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నవధాన్యాలతో వినాయకుడు



**మోత్కూరు, సెప్టెంబర్ 16 ( వార్త వేదిక సూర్య):** భక్తులకు, నమస్సులు, వినాయక చవితిని పురస్కరించుకొని స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి బుధవారం నవధాన్యాలు, (పప్పులతో ) స్థానిక అర్చకులు పారునంది లక్ష్మణామూర్తి రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ 9 రోజుల పూజలలో భాగంగా ప్రతిరోజు నల్ల దారాలకు పూజ చేసి ప్రజలకు అందిస్తామని, నల్ల దారాలను చేతికి ధరించడం వల్ల నవగ్రహ దోషాలుతొలగి సకల విజయాలు కలుగుతాయని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన పిఎసిఎస్ చైర్మన్, అండెం సంజీవరెడ్డి



**ఆలేరు, (వార్త వేదిక సూర్య.)సెప్టెంబర్. 16:** ప్రభుత్వ విప్ప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన. ఆలేరు మండలం పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన గవ్వల మల్లయ్య, కు,గ్యాదపాకసుధాకర్, కాగ్రాజు రంగయ్య, గత కొన్ని నెలలు క్రితం అనారోగ్యంలో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంపికైన వారికి ఈరోజు ఆలేరు ఎమ్మెల్యే,బీర్ల ఐలయ్య నివాసంలో వారిని పరామర్శించి ,చెక్కులు అందజేసిన, డిసిసి మాజీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు ,గుండాల పిఎసిఎస్ చైర్మన్, అండం సంజీవరెడ్డి, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలను నివారించి నికరంగా 18 గంటల విద్యుత్ ఇవ్వాలి

**- లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించి**

**అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**



**రామన్నపేట సెప్టెంబర్ 16 (వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలను వెంటనే నివారించి రైతుల పంటలకు నికరంగా 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సహాయక డివిజనల్ ఇంజనీర్ (ఏడీ) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ మండలంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు లోవోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండటంతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోవోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాల్సిన ప్రభుత్వం అప్రకటిత కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని వారు అన్నారు. "రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం" అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు నికరంగా 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నేబోయిన విజయభాస్కర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ల నర్సింహాచారి, కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల నాయకులు నాగటి ఉపేందర్, నీల అయిలయ్య, ఎండీ రషీద్, గాదె నరేందర్, వేముల సైదులు, అవనగంటి నగేష్, మునికుంట్ల లెనిన్, శానగొండ రాము, తాళ్లపల్లి జితేందర్, అంబటి సురేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బాణాల నవీన్ రెడ్డి, దేవరపల్లి బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గణపయ్య పూజ లో పాల్గొన్న పోలీస్ అధికారులు,జర్నలిస్టులు



**రామన్నపేట సెప్టెంబర్ 16( వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మట్టి గణపయ్యను ప్రతిష్ఠించిన ఎస్.ఐ గోపాటి సతీష్ ఆధ్వర్యంలో బుధవారం 3వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,రామన్నపేట సీఐ మొలుగురి రవి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. పూజ అనంతరం డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,సీఐ మొలుగురి రవి,ఎస్ఐ గోపాటి సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,స్వయంగా పోలీస్ సిబ్బందికి,జర్నలిస్టులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు,వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,ఆత్మకూర్ ఎస్ఐ లక్ష్మీనారాయణ,అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డి,రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శ్యామల నాగరాజు వంశరాజ్,ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్,పీవీసీ న్యూస్ ఛానల్ ఒ జాతీయ తెలుగు డైలీ దినపత్రిక చైర్మన్ టైగర్ పురం సంతోష్ కుమార్,చిట్యాల పీవీసీ న్యూస్ ఛానల్ క్రైమ్ రిపోర్టర్ బలిక నిరంజన్, రిజ్వాన్ వార్తా వేదిక సూర్య జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య) :** నేడు మండలంలోని ధర్మారంలో అమరవీరుల స్మృతి స్థూపం నిర్మాణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మారగొని శ్రీనివాస్ గౌడ్



**వలిగొండ: సెప్టెంబర్ 16( వార్తా వేదిక సూర్య ) :** ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వలిగొండ మండల కేంద్రానికి చెందిన ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్ ను నియమించారు. బుధవారం భువనగిరి లో ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించిన అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షునిగా కొలను శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మారగొని శ్రీనివాస్ గౌడ్ ను, జిల్లా సలహాదారులుగా బొడిగే సుదర్శన్,నారగోని అంజయ్య,భువనగిరి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా రత్నపురం శ్రీనివాస్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బట్టు రామచంద్రయ్య, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగుఅంజన్న, దుగ్యాల శ్యామల, జగన్, చిలుగూరి సత్తిరెడ్డి, కదిరేణి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**